GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్

GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.,




# 2023-24

# 24th Annual Report

# వార్షిక నివేదిక

# Awards & Accolodes




*Bagged B2B Award for* **Best Mobile Banking**



*Bagged B2B Award for* **Best Multi State Bank**



*Bagged B2B Award for* **Best C.E.O.**




*Banking Frontiers Award for* **Best Co-Op. Bank**




*Banking Frontiers Award for* **Best NPA Management**



*SKOCH Order of Merit for* **Best Digital Banking**



*BharatRatna Sahakarita Samman* **Best Cyber Security**




*BharatRatna Sahakarita Samman* **Best Digital Payments**



*BharatRatna Sahakarita Samman* **Best Mobile Banking**

GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్
GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.,

# BOARD OF DIRECTORS


Muthyala Laxman Reddy
Chairman


M. Sowjanya
Vice Chairperson


Aindla RajaReddy
Director


Aluri Sathyam
Director


Yerra Ashok
Director


G. Gangadhar
Director


Katkam Srinath
Director


Vasala Madhavi
Director


B. Vijay
Director


CA S. Ravikumar
Professional Director


CA R. Sathish
Professional Director


Vanamala Srinivas
Chief Executive Officer

# BOARD OF MANAGEMENT


CA S. Ravikumar
Chariman


B. Durga Prasad Rao
Member


CA G. Dayakar
Member


CA S. Surya Prakash
Member


B. Vijay
Member

GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.

Tahasil Chowrasta, JAGTIAL - 505 327. Dist: Jagtial. (T.S)

**RBI Licence No. UBD. HYD. A.P. 26/P 24-5-2000**

# Notice of 24th Annual Smaller General Body Meeting

Annual Smaller General Body meeting of the The Gayatri Co-Operative Urban Bank Ltd., has been arranged on 21st July 2024 at 11-00 a.m. at Gayatri Towers-II, Karimnagar Road, Jagtial under the Chairmanship of Sri Muthyala Laxman Reddy, Chairman, to discuss and approve the following Azenda Items. Hence all the respected Smaller General Body members are requested to attende the meeting.

## -: AZENDA ITEMS :-

1. Review of Resolutions passed in earlier Smaller General Body Meeting
2. Approval of Report of Chairman
3. Approval of Report of Chief Executive Officer
4. Review and Approval of Audited Receipts & Payments, Assets & Liabilities, Profit & Loss Statements (Board of Directors Report) for the period from 01-04-2023 to 31-03-2024.
5. Review & Approval of Auditor's Report for the year 2023-24.
6. Review & Approval of estimated budget vs actual budget for the year 2023-24 and approval of estimanal budget for the F.Y. 2025-26.
7. Review & Approval of differences between estimated and actual capital budget for the F.Y. 2023-24 & Approval of Capital budget for the year 2025-26.
8. Review & ratification of new members admitted and membership withdrawals for the year 2023-24
9. Approval of appropriation of profits for the year 2023-24.
10. Review and approval of performance of Branches.
11. Approval of Compliance to the Directives of Reserve Bank of India for the year 2023-24.
12. Approval of Amendment of ByeLaw No. 1.2, 22.4.a, 22.4.b, 22.4.c, 22.4.e, 23 and other clauses in Bank Bye-Laws as per latest amendments in MSCS act and Rules.
13. Approval & Annuouncement of Dividend to members on their share capital for the year 2023-24.
14. Any other matters with the approval of Chairman.

Sd/-
**Chief Executive Officer**
with the Permission of
**Board of Directors**

Date : 02-06-2024
Place : Jagtial.

Note : Respected members may obtain their ID Cards at Bank during working hours of the Bank.

# ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

తహసీల్ చౌరస్తా, జగిత్యాల-505327, జి॥ జగిత్యాల, తెలంగాణ రాష్ట్రం

RBI Licence No. UBD. HYD. A.P. 26/P 24-5-2000

## 24వ వార్షిక స్మాలర్ జనరల్ బాడీ సమావేశము నోటీసు

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., యొక్క స్మాలర్ జనరల్ బాడీ సమావేశము తేది: 21-07-2024 ఆదివారము ఉ॥ **11-00** గం॥లకు **శ్రీ ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి,** అధ్యక్షుల వారి అధ్యక్షతన, గాయత్రి టవర్స్-II, కరీంనగర్ రోడ్, జగిత్యాల యందు సమావేశమై ఈ క్రింది విషయములను చర్చించి తీర్మానించుటకు గాను ఏర్పాటు చేయనైనది. కావున బ్యాంకు గౌరవ స్మాలర్ జనరల్ బాడీ సభ్యులు అందరు ఈ సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

### -:: చర్చనీయాంశములు ::-

1. గత స్మాలర్ జనరల్ బాడీ సమావేశ తీర్మానాలు సమీక్షించుకొని ఆమోదించుట గురించి.
2. అధ్యక్షుల వారి నివేదికను ఆమోదించుట గురించి.
3. ముఖ్యకార్యనిర్వహణాధికారి గారి నివేదికను ఆమోదించుట గురించి
4. 23వ వార్షిక నివేదిక (బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నివేదిక), తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఆడిటెడ్ జమ-ఖర్చుల, ఆస్తి-అప్పుల మరియు లాభ-నష్టముల పట్టికలను ఆమోదించుట గూర్చి.
5. 2023-24 సం॥ర ఆడిటర్స్ రిపోర్టును ఆమోదించుట గురించి.
6. 2023-24 సంవత్సర అంచనా బడ్జెట్ మరియు వాస్తవిక బడ్జెట్‌ల మధ్య వ్యత్యాసములను అనుమోదించుట గురించి మరియు 2025-26 సంవత్సరము అంచనా బడ్జెట్‌ను ఆమోదించుట గురించి.
7. 2023-24 ఆర్థిక సంవత్సరమునకు గాను అంచనా మరియు వాస్తవిక క్యాపిటల్ బడ్జెట్‌ల మధ్య వ్యత్యాసములను ఆమోదించుట మరియు 2025-26 సంవత్సరము అంచనా క్యాపిటల్ బడ్జెట్‌ను ఆమోదించుట గురించి.
8. 2023-24 సం॥రంలో నూతనముగా చేర్చుకున్న సభ్యులను మరియు సభ్యత్వ విరమణలను అనుమోదించుట గురించి.
9. 2023-24 సం॥రం యొక్క లాభనష్టముల పంపిణీ గురించి.
10. బ్రాంచీల వారీగా వాటి ప్రగతిని సమీక్షించుట గురించి.
11. 2023-24 సంవత్సరంనకు భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి డైరెక్టివ్స్‌నకు బ్యాంకు కాంప్లైయెన్స్‌ను ఆమోదించుట గూర్చి.
12. బ్యాంకు బైలా నం. 1.2, 1.3, 22.4.ఎ, 22.4.బి, 22.4.సి, 22.4.ఇ, 23 మరియు మల్టీ సహకార సంఘముల చట్టం మరియు నియమాలలోని తాజా సవరణలకు అనుగుణంగా బైలా యందు ఇతర సవరణలను ఆమోదించుట గురించి
13. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను సభ్యులకు వారి వారి వాటాధనముపై చెల్లించవలసిన డివిడెండ్‌ను ప్రకటించుట గురించి
14. ఇతర అంశములు అధ్యక్షుల వారి అనుమతితో...

ఇట్లు

తేది : 02-06-2024

స్థలం: జగిత్యాల.

పాలకవర్గము వారి అనుమతితో..

**ముఖ్య కార్యనిర్వహణాధికారి**

---

గమనిక: బ్యాంకు గౌరవ సభ్యులు తమ గుర్తింపు కార్డులను బ్యాంకు పనివేళల యందు పొందగలరు.

Agenda Item No. 1 : Review of Resolutions passed in earlier Smaller General Body Meeting
గత స్మాలర్ జనరల్ బాడీ సమావేశ తీర్మానాలు సమీక్షించుకొని ఆమోదించుట గురించి.

Agenda Item No. 2 : Approval of Report of Chairman
అధ్యక్షుల వారి నివేదికను ఆమోదించుట గురించి.

## CHAIRMAN'S REPORT

### Good Morning Ladies and Gentlemen,

It's again my privilege to turn another page of history of our Bank, the Gayatri Co-operative Urban Bank Ltd. (Gayatri Bank, as largely proclaimed) as a financial service provider with GPS Strategy – Growth, Profitability and Sustainability.

Our Bank's strategic pillars, as you all know, are Customer Centricity, Distinctive Solutions, Empowered Employees and above all, the Trust and Confidence imposed by all our beloved stakeholders, customers, well-wishers for the Service being rendered by the Bank.

Our Bank provides comprehensive products and services through our business verticals. Our Bank is deeply connecting with individuals and small businesses with its digital initiatives and products through our Branches and mobile application.

During the last financial year, our Bank has leveraged our strong value proposition in transaction banking and digital transformation with due proposition to the security measures initiated for meeting the needs of our customers.

Before moving to the global economic trends during the last fiscal year, I would like to share my views on Growth of our Bank in the business terms.

Our Bank has surpassed its previous year's business with sustainable growth i.e. Rs. 2556.76 Cr Business by the end of this FY 2023-24 which is 12.67% increase when compared to last year.

It is a vital factor to note that our Bank has been continuously marching ahead of growth way only despite the prevailing conditions at national level and global level as well.

### Economy trends :

The global economy was under duress with the continued wars between Russia-Ukraine and Israel-Palestina in the just ended FY 2023-24. The impact of these wars, especially, on India was to face a rise in oil prices which resulted higher costs on all commodities and other foodgrains besides more exchequer on imports.

Despite all odds, India is, however, poised to show theGDP of 6.8% in this fiscal as per the available sources while the banking sector emerges with an estimated credit growth of about 16% during this FY 2023-24.

But it was a matter of concern for the financial regulator that the growth in consumer spending with a rise in household debt led to fall in savings which will affect the long-term growth sustainability.

## అధ్యక్షుల వారి నివేదిక :

### గౌరవ సభ్యులకు సహకార వందనములు

అభివృద్ధి, లాభాదాయకత మరియు సుస్థిరతలు లక్ష్యాలుగా ఆర్థిక సేవలనందిస్తూ గాయత్రి బ్యాంకు చరిత్రలో మరియొక అధ్యాయాన్ని పూరించడం చాలా ఆనందంగా ఉంది.

మీ అందరికి తెలిసినట్లుగా బ్యాంకు యొక్క కస్టమర్ కేంద్రీకృత, విలక్షణమైన సేవలు, సాధికారత కలిగిన ఉద్యోగులు మరియు అన్నింటి కంటే ముఖ్యంగా ప్రియమైన వాటాదారులు, వినియోగదారులు, శ్రేయోభిలాషులందరి యొక్క అచంచలమైన విశ్వాసం మరియు ఆదరణ మా ఈ ప్రయాణంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

వివిధ బిజినెస్ వర్టికల్స్ ద్వారా సమగ్ర సేవలు మరియు ప్రోడక్ట్‌లను అందిస్తున్నాను. డిజిటల్, బ్రాంచీలు, మొబైల్ అప్లికేషన్‌లు వంటి సేవల ద్వారా ఖాతాదారులు మరియు చిరు వ్యాపారులకు నేరుగా చేరుకోగలుగుతున్నాము.

గత ఆర్థిక సం॥లో మన బ్యాంకు వినియోగదారుల బ్యాంకింగ్ లావాదేవీలలో మరియు డిజిటల్ పరివర్తనలో తగిన భద్రతా చర్యలతో కలిపి సమున్నత వృద్ధిని సాధించడం జరిగింది.

గత ఆర్థిక సం॥రంలో ప్రపంచ ఆర్థిక పరిస్థితిని సమీక్షించే ముందు, మన బ్యాంకు యొక్క వ్యాపార వృద్ధి పై నా అభిప్రాయాలను మీతో పంచు కోవాలనుకుంటున్నాను.

2023-24 ఆర్థిక సం॥రం ముగింపు నాటికి బ్యాంకు యొక్క వ్యాపారంలో స్థిరమైన వృద్ధితో రూ॥ 2556.76 కోట్ల వ్యాపారాన్ని సాధించి 2023-24 ఆర్థిక సం॥రానికి 12.67% వ్యాపార వృద్ధిని నమోదు చేసుకోవడం జరిగింది.

జాతీయ స్థాయిలో మరియు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికి మన బ్యాంకు నిరంతరం వృద్ధి మార్గంలో ముందుకు సాగడం గమనించవలసిన అంశం.

### ఆర్థిక పరిస్థితులు :

2023-24 ఆర్థిక సం॥లో రష్యా-ఉక్రెయిన్ మరియు ఇజ్రాయెల్ -పాలస్తీనా మధ్య కొనసాగుతున్న యుద్ధాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒత్తిడికి లోనైంది. ఈ యుద్ధాల ప్రభావం ముఖ్యంగా భారతదేశంపై చమురు ధరల పెరుగుదలకు కారణమైంది. దీని ఫలితంగా దిగుమతులపై ఎక్కువ ఖర్చుతో పాటు ఇతర వస్తువులు మరియు ఆహార ధాన్యాల పై ఖర్చులు అధికమైనాయి.

అన్ని క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికి, అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని ఈ ఆర్థిక సం॥రంలో భారతదేశం 6.8% జిడిపి ని కొనసాగించగలిగింది. అయితే 2023-24 ఆర్థిక సం॥లో బ్యాంకింగ్ రంగం సుమారు 16% క్రెడిట్ వృద్ధిని సాధించింది.

కానీ గృహ రుణాల పెరుగుదలతో వినియోగదారుల వ్యయంలో పెరుగుదల మరియు పొదుపు తగ్గడానికి దారి తీసింది. ఇది దీర్ఘకాలిక వృద్ధి స్థిరత్వాన్ని ప్రభావితం చేస్తుందనేది ఆర్థిక నియంత్రణ సంస్థకు ఆందోళన కలిగించే విషయం.

## 24thYear of Growth Journey :

Our Bank has another milestone of reaching 24thyear of its Growth Journey in this financial year.

In the very first financial year of its inception in 2000-01, our Bank crossed Rs. 100 lakhs business with just one unit. Now, our Bank has touched Rs.255676 lakhs business as at 31st March 2024 with 30 units across two Telugu States, namely, Telangana and Andhra Pradesh. Out of which, at 7 new places, our Bank has expanded its areas of operations to serve needy customers.

This is just because of trust and preferences based on the quality, responsiveness and experience of our esteemed customers only. The strength of our customers has crossed 700,000+ mark satisfied with our services and products all along these two decades plus.

It is our Bank which empowered our employees to deliver customer delight through human touch supported by technology. In this connection, all our employees are trained to engage with customers seamlessly in a boundaryless world, thereby building stronger long-term relationships.

As at 31stMarch 2024, our Bank's Deposits stood at Rs.1475.95 Cr indicating a growth of 11.67% when compared to previousyear while Advances also increased by 10.53% with the figures at Rs.1050.81 Cr.

Our Bank's CASA portfolio stands at 36.03% of total deposits, which requires improvement in the days to come. Our Bank's CD Ratio was 71.20% while CRAR was 14.21% as against stipulated 9% as at the end of FY 2023-24.

Our Bank's investments stood as at 31-03-2024 with an amount of Rs.433.53 Cr and an increase of 19.42% and with yield increase of 0.15% when compared to previous year.

Further, our Bank's net NPA continued to be Zero only for this fiscal year too and the Provision Coverage Ratio was at 181.91% with an amount of Rs.2730.58 Lakhs provided as at 31-03-2024.

Our Bank has earned Rs.22.44 Cr Profit before tax for FY 2023-24 though the newly opened Branches have yet to gain positive result at the end of FY.

Our Bank is under mission of ramping up to expand our digital capabilities through multiple channels for reaching many rural and semi-urban areas. It is very pleasure to record that our Bank has permission from the regulatory authority to open 12 Branches during this FY 2023-24 for which the functioning is to commence and another 12 Branches by 2024-25.

## 24వ వృద్ధి గమన సంవత్సరం :-

ఈ ఆర్థిక సం॥లో మన బ్యాంకు వృద్ధి గమనంలో 24వ సం॥రానికి చేరుకోవడంతో మరో మైలురాయిని చేరుకుంది.

2000-01 ఆర్థిక సం॥లో యూనిట్ బ్యాంకుగా ప్రారంభించబడిన బ్యాంకు మొదటి ఆర్థిక సం॥లో రూ॥ 100.00 లక్షల వ్యాపారాన్ని అధిగమించింది. ప్రస్తుతం అనగా 31 మార్చి 2024 నాటికి రెండు తెలుగు రాష్ట్రాలలో అనగా తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో 30 బ్రాంచీలతో రూ॥ 2556.76 కోట్ల వ్యాపారాన్ని సాధించింది. ఇందులో 6 నూతన ప్రాంతాలలో బ్రాంచీలను విస్తరించుకోవడం జరిగింది.

ఇదంతా కూడా మా యొక్క సేవలలో నాణ్యత ఆధారంగా గౌరవనీయులైన వినియోగదారులకు బ్యాంకుపై గల నమ్మకం మరియు ప్రాధాన్యతల కారణంగా మాత్రమే జరిగిందని మేము విశ్వసిస్తున్నాము. గత రెండు దశాబ్దాలుగా బ్యాంకు అందిస్తున్న సంతృప్తికరమైన సేవలకు గుర్తింపుగా 7 లక్షల పైచిలుకు ఖాతాదారులను కలిగి ఉన్నాము.

మన బ్యాంకు యందు టెక్నాలజీ సహాయంతో, మానవతా ధృక్పథంతో వినియోగదారుల సంతృప్తి మేరకు సేవలందించేలా ఉద్యోగులను తీర్చిదిద్దడం జరిగింది. ఈ విధానంలో ఉద్యోగులందరూ, వినియోగదారులతో బలమైన దీర్ఘకాలిక సంబంధాలను ఏర్పరుచుకోవడం జరుగుతుంది.

31 మార్చి 2024 నాటికి బ్యాంకు యొక్క డిపాజిట్లు రూ॥ 1475.95 కోట్లుండగా, ఇది గత సం॥రంతో పోలిస్తే 11.67% వృద్ధిని సూచిస్తుంది. అలాగే రుణాలు కూడా 10.53% వృద్ధితో రూ॥ 1050.81 కోట్లుగా నమోదు చేసుకున్నాము.

మన బ్యాంకు యొక్క కాసా పోర్టుపోలియో మొత్తం డిపాజిట్లలో 36.03%గా ఉంది. భవిష్యత్తులో ఇట్టి నిష్పత్తి మరింత పెంచుకోవలసిన అవసరం ఉంది. మన బ్యాంకు 2023-24 ఆర్థిక సం॥ చివరి నాటికి కనీసం 9% ఉండవలసిన CD రేషియో 71.20% కాగా CRAR 14.31%గా ఉంది.

తేది: 31-03-2024 నాటికి మన బ్యాంకు యొక్క పెట్టుబడులు రూ॥ 433.53 కోట్లతో 19.42% వృద్ధిని సాధించడంతో పాటు పెట్టుబడుల పై వడ్డీ 0.15% వృద్ధి జరిగింది.

అలాగే మన బ్యాంకు యొక్క నికర నిరర్ధక ఆస్తులు ఈ సంవత్సరానికి కూడా 0% గా కొనసాగింది. మరియు తేది: 31-03-2024 నాటికి మొత్తం ఎన్‌పిఎ ప్రోవిజన్ రూ॥ 2730.58 లక్షలను కేటాయించగా ప్రొవిజన్ కవరేజ్ రేషియో 181.91% గా ఉంది.

మన బ్యాంకు 2023-24 ఆర్థిక సం॥నికి టాక్స్‌కు ముందు రూ॥ 22.44 కోట్ల లాభాన్ని ఆర్జించింది. అయితే ఈ ఆర్థిక సం॥లో నూతనంగా ప్రారంభించబడిన బ్రాంచీలు సంవత్సరాంతానికి ఇంకా లాభాలను పొందలేవు.

అనేక గ్రామీణ మరియు సెమి అర్బన్ ప్రాంతాలకు వివిధ మార్గాల ద్వారా మన డిజిటల్ సామర్థ్యాలతో విస్తరించే లక్ష్యంతో పనిచేస్తున్నాము. ఈ ఆర్థిక సం॥రం 2023-24 లో 12 నూతన బ్రాంచీలను భారతీయ రిజర్వు బ్యాంకు వారు అనుమతించడం జరిగింది. అలాగే 2024-25 ఆర్థిక సం॥రానికి కూడా మరో 12 బ్రాంచీలకు అనుమతులు లభించడం చాలా ఆనందంగా ఉంది.

## Governance :

Our Bank has scrupulously followed the principles of corporate governance and established its organogram too on these lines only.

Our Bank has developed robust governance, compliance, and risk management practices to deliver success ethically and transparently.

A Team of prudent personalities in the Board of Directors and professionally well qualified members in the Board of Management besides diligent Executive Committee members lead the operations of the Bank.

Along with the above, many a Sub-Committees will monitor, review, and guide the perimeters of performance of the Bank.

Above all, our Bank's beloved Chief Executive Officer, who has been instrumental in designing, redefining, striving to reach these levels and his seamless efforts to develop our Bank are exemplified to the Best Position of the Bank amongst our peers.

All types of regulatory compliances like maintenance of CRR, SLR, CD Ratio, CRAR, KYC implementation, IRAC norms, submission of all statutory data, etc. have been continued without break under the leadership of our CEO.

Besides, our Bank has a team of members for Internal Inspection and Cyber Security audits and the audit of all banking operations along with check on implementation of Cyber Security controls is continued as a banking practice for the benefit of all our customers.

Our Bank has designed its approach on the lines of Risk criteria and creating new visions for mitigating all types of Risks in the areas of operations. For this purpose, our Bank proposes to constitute a separate and redesigned Risk Management Committee to enhance the governance in the risk areas with compliance.

As you are all aware that our Bank is also a member of DICGC and our Deposits with a coverage of Rs.5.00 Lakhs, have persisted since long for which our Bank has paid Rs.158.31 Lakhs as premium in this FY 2023-24.

Further, our Bank extends insurance coverage under PMJJBY & PMSBY Schemes of the central government to our customer clientele.

In addition to the above, for our Savings Bank – Nirbhaya Scheme customers, our Bank provides accidental insurance coverage of Rs.1.00 Lakh and such insurance claims have been settled during this period by benefiting the bereaved families.

Our Bank has initiated steps to introduce our NRI clientele with the opening of NRE Accounts in their names. Another feather in our Bank's cap to get expanded into a global arena.

## Digital outreach :

Our Bank with its digital initiatives has expanded its digital areas of operations more with security and confidence.

## గవర్నన్స్ (పాలన) :

మన బ్యాంకు యందు కార్పొరేట్ గవర్నన్స్ సూత్రాలను నిశితంగా పాటించడం జరుగుతుంది. మరియు అదే దిశగా ఆర్గానోగ్రామ్‌ను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

మన బ్యాంకు నైతికంగా మరియు పారదర్శకంగా పనిచేస్తూ విజయాన్ని అందుకోవడానికి, పటిష్టమైన పాలనా పద్దతులను, కాంప్లయెన్స్ మరియు రిస్క్ మేనేజ్‌మెంట్ పద్దతులను అభివృద్ధి చేసుకోవడం జరిగింది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌లోని అపార వ్యాపార అనుభవం గల వ్యక్తుల బృందం మరియు బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో కూడా వృత్తిపరంగా చాలా అనుభవం కలిగిన సభ్యులతో పాటు, అంకితభావంగా గల ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యుల నాయకత్వంలో బ్యాంకు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాము.

పైన వాటితో పాటు అనేక సబ్ కమిటీలు బ్యాంకు యొక్క పనితీరును పర్యవేక్షిస్తూ మార్గనిర్ధేశనం చేస్తున్నారు.

వీటన్నింటితో పాటుగా మన బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి గారి కృషి, ప్రణాళికలు రూపొందించడం ఉన్నతీకరించడం, అమలు చేయడం ద్వారా బ్యాంకు ఈ స్థాయికి చేరుకోవడానికి కీలకపాత్ర పోషించారు. మరియు బ్యాంకును సహకార రంగంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టడంలో ఆయన నిరంతర ప్రయత్నం, కృషి కారణంగా చెప్పవచ్చు.

CRR, SLR, CD Ratio, CRAR, KYC అమలు మరియు IRAC నిబంధనలు, స్టాట్యుటరీ డాటా సబ్మిట్ చేయడం వంటివి ముఖ్యకార్యనిర్వహణాధికారి గారి నాయకత్వంలో నిర్విరామంగా కొనసాగుతున్నాయి.

అంతేకాకుండా బ్యాంకు ఇంటర్నల్ ఇన్‌స్పెక్షన్ మరియు సైబర్ సెక్యూరిటీ ఆడిట్‌లను చేయడానికి అనుభవం గల ఉద్యోగులచే డిపార్ట్‌మెంట్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి టీమ్ సైబర్ సెక్యూరిటీ నిబంధనల అమలుతో పాటు అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాల ఆడిట్‌ను నిర్వహించడం జరుగుతుంది.

బ్యాంకు యొక్క వివిధ కార్యకలాపాలలో అన్నిరకాల రిస్కులను తగ్గించడానికి, నూతన అప్రోచ్ మరియు మార్గదర్శకాలను రూపొందించు కోవడం జరిగింది. ఇందుకోసం బ్యాంకు యందు ప్రత్యేక రీ-డిజైన్డ్ రిస్క్ మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని, తద్వారా వివిధ రిస్క్ ఏరియాలలో గవర్నన్స్ మరియు కాంప్లెయన్స్‌ను మెరుగుపరచుకోగలమని భావిస్తున్నాము.

మన బ్యాంకు DICGC యందు మెంబర్‌షిప్ కలిగి డిపాజిటర్ల యొక్క డిపాజిట్ల పై రూ|| 5.00 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీని అందిస్తుంది. ఈ ఆర్ధిక సం|| 2023-24 లో రూ|| 158.31 లక్షల ప్రీమియం DICGC ను వారికి చెల్లించడం జరిగింది.

మరియు మన బ్యాంకు యందు కేంద్ర ప్రభుత్వ పథకాలైన PMJJBY & PMSBY పథకాల ద్వారా రూ|| 2.00 లక్షల బీమా కవరేజి పథకాలు అమలులో ఉన్నాయి.

పైన పేర్కొన్న వాటితో పాటు, మన బ్యాంకు గాయత్రి నిర్భయ సేవింగ్స్ ఖాతా ద్వారా రూ|| 1.00 లక్ష రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్నాము. తద్వారా ప్రమాదవశాత్తు మరణించిన ఖాతాదారుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ప్రయోజనాన్ని కల్పించడం జరుగుతుంది.

మన బ్యాంకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల కోసం NRE ఖాతాల సౌకర్యం కల్పించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## డిజిటల్ ఔట్‌రీచ్ :

మన బ్యాంకు తన డిజిటల్ కార్యక్రమాలతో భద్రత మరియు విశ్వాసం తో డిజిటల్ కార్యకలాపాలను మరింత విస్తరించడం జరుగుతుంది.

Aadhaar validation with UIDAI and PAN with NSDL are the major tools to conform the safety and security of customer authentication.

The digital products which thrived upon our Bank's mission to reach the needy and unreached are Automated Teller Machines (ATMs), Micro-ATMs, Aadhar enabled Payment Services (AePS), Mobile Banking Services, Unified Payment Interface (UPI) Services, to name a few. Within near future, our Bank is going to compete with the global banks by introducing Internet Banking – Transactions too. Other regular customer centric products like Cheque Truncation System (CTS), National Clearing House (NACH) operations, Real Time Gross Settlement (RTGS), National Electronic Funds Transfer (NEFT) operations, Electronic Clearance Services (ECS) are already in vogue for the past decade or so.

## Security Operations :

Our Bank has brought a tremendous idea of monitoring and review-action policy by setting up a 24 x 7 x 365 days surveillance center with association of a vendor for its all-cyber operations rather its digital arena. The implementation was initiated to combat disruptions for thesecured transaction method adopted by our Bank, at all times. This action has strengthened our Bank's digital securitization by implementing all the controls required as per norms. Moreover, it would boost the confidence of our customers also.

## Awards & Rewards :

Our Bank has once again won the B2B awards for the Best Multi-State Co-operative Bank, for the Best CEO of the Bank, and for the Best NPA Management in the Bank. And was also rewarded with two Banking frontiers Awards 2023 and Skoch Award for Best NPA Management category for the year 2023, and won three Bharat Coop. Awards for Best Cyber Security Intiative, Best Digital Payments Intiative, and Best Mobile Banking Intiative. Our Bank, as we continue to clap, makes it a habit of getting rewarded on our Customer satisfaction.

## Acknowledgements :

The growth story is continued.. Every year, a new one to step onto another milestone. Our Bank is on the way to becoming a Scheduled one with more options to provide new opportunities of employment, to reach more and more the unreached people at rural and semi-urban areas, to enrich our Bank with global characteristics.

In the process of this journey, I need to thank each one of our Shareholders, Stakeholders, Customers, Well-wishers, other professionals who guide and support us.

I take a bow to all the regulatory bodies who are instrumental in rejuvenating our Bank all these days.

On behalf of our Bank, our Board, our Management and our Staff members, I would appeal all of you to join us for serving you more and more for the enjoyment of Banking with us..!

Your Sincerely

***Muthyala Laxman Reddy***, Chairman.

UIDAI తో ఆధార్ ధృవీకరణ మరియు NSDL తో పాన్ ధృవీకరణ అనేది ఖచ్చితమైన కెవైసి నిర్ధారణకు ప్రధాన వనరులు.

ఫైనాన్షియల్ ఇంక్లూషన్ చేయాలనే బ్యాంకు మిషన్‌లో భాగంగా డెవలప్డ్ డిజిటల్ ఉత్పత్తులైన ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్ (ATMs) లు, మైక్రో-ATMs లు, ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సర్వీసెస్ (AePS), మొబైల్ బ్యాంకింగ్ సర్వీసెస్, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (UPI) సేవలు వంటివి అందిస్తున్నాము. సమీప భవిష్యత్తులో ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలను అందించి అన్ని గ్లోబల్ బ్యాంకుల సరసన చేరుతుంది. చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (CTS) నేషనల్ క్లియరింగ్ హౌజ్ (NACH) కార్యకలాపాలు, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ (RTGS), నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (NEFT) కార్యకలాపాలు, ఎలక్ట్రానిక్ క్లియరెన్స్ సర్వీసెస్ (ECS) వంటి ఇతర సాధారణ కస్టమర్ సెంట్రిక్ ఉత్పత్తులు ఇప్పటికీ వాడుకలో ఉన్నాయి.

## భద్రతా కార్యకలాపాలు :

మన బ్యాంకు డిజిటల్ సేవలతో పాటుగా, అన్నిరకాల సైబర్ సెక్యూరిటీ కార్యకలాపాల కోసం 24×7 × 365 రోజుల నిఘా కేంద్రాన్ని (SoC) ఏర్పాటు చేయడం ద్వారా పర్యవేక్షణ మరియు సమీక్ష చర్య విధానం యొక్క అద్భుతమైన ఆలోచనను అమలుచేస్తుంది. మన బ్యాంకు అనుసరించే సురక్షిత లావాదేవీల విధానాల వల్ల అన్నివేళల్లో కూడా ఎదురయ్యే అంతరాయాలను ఎదుర్కోవడం జరుగుతుంది. ఇందుకోసం అవసరమైన అన్ని నియంత్రణలను అమలు చేయడం ద్వారా బ్యాంకు యొక్క డిజిటల్ సెక్యూరిటైజేషన్‌ను బలోపేతం చేయడం జరుగుతుంది. అంతే కాకుండా ఇది బ్యాంకు పై వినియోగదారుల విశ్వాసాన్ని కూడా పెంచుతుంది.

## అవార్డులు మరియు అక్రిడిటేషన్లు :

మన బ్యాంకు మరోసారి ఉత్తమ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకుగా బ్యాంకు యొక్క ఉత్తమ ముఖ్యకార్యనిర్వహణాధికారి, ఉత్తమ NPA నిర్వహణ కేటగిరీలకు B2B అవార్డులను గెలుచుకుంది. మరియు రెండు బ్యాంకింగ్ ఫ్రంటయిర్స్ అవార్డులను మరియు ఉత్తమ NPA మేనేజ్‌మెంట్ విభాగానికి ప్రతిష్టాత్మకమైన SKOCH అవార్డును మరియు ఉత్తమ సైబర్ సెక్యూరిటి, ఉత్తమ డిజిటల్ పేమెంట్స్ మరియు ఉత్తమ మొబైల్ బ్యాంకింగ్ రంగాల గాను భారత్ కో-ఆపరేటివ్ వారిచే మూడు అవార్డులను అందుకోవడం జరిగింది. ఇట్టి అవార్డులతో పాటుగా, వినియోగదారుల సంతృప్తి బ్యాంకునకు అతిపెద్ద రివార్డుగా భావిస్తున్నాము.

## కృతజ్ఞతలు :

మీ బ్యాంకు యొక్క ఇట్టి గెలుపు ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది... మరో సంవత్సరం, మరో కొత్త మైలురాయి పై అడుగిడుతుంది. నూతన ఉపాధి అవకాశాలను అందించడానికి, గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలకు చేరుకొని, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, ఉన్నత లక్షణాలతో బ్యాంకును సుసంపన్నం చేయడానికి, మరిన్ని సౌకర్యాల కల్పనకు షెడ్యూల్డ్ బ్యాంకుగా అవతరించే దిశలో ముందుకు సాగుతున్నాము

ఈ ప్రక్రియలో మా వాటాదారులు, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మాకు మార్గనిర్ధేశం చేస్తున్న మద్దుతు నిస్తున్న అధికారులకు, నిపుణులకు, ప్రతి ఒక్కరికి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గత 24 సం॥రాలుగా బ్యాంకు ఉన్నతిలో కీలకపాత్ర పోషిస్తున్న రెగ్యులేటరీ సంస్థలకు నమస్కరిస్తున్నాను.

మరిన్ని ఎక్కువ బ్యాంకింగ్ సేవలు అందుకోవడం కోసం, సంతోషకరమైన బ్యాంకింగ్ చేయడానికి మీరందరూ కూడా మాతో చేరాలని, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, మేనేజ్‌మెంట్ మరియు ఉద్యోగుల తరపున మీ అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**-ముత్యాల లక్ష్మణ్ రెడ్డి**

అధ్యక్షులు

Agenda Item No. 3 : Approval of Report of Chief Executive Officer

ముఖ్యకార్యనిర్వహణాధికారి గారి నివేదికను ఆమోదించుట గురించి

# CHEIF EXECUTIVE OFFICER REPORT

**My Dear Shareholders/Members,**

At the outset, thank you all for your hearty presence despite your busy itinerary and for your support all along these twenty-three years.

During this two decades plus service arena of our Bank, the Gayatri Co-operative Urban Bank Ltd., (Gayatri Bank, as fondly called by you all), our customers, service providers, regulatory bodies and above all, you -our beloved shareholders have worked together on delivering our purpose led strategy.

FY 2023-24 presented another year of acute macroeconomic challenges but it was as important as ever to be guided by our Purpose to champion people, families, and businesses to help them thrive.

Our customers are at the heart of everything we do and we will continue to ensure our services meet their needs.

Our Gayatri Bank's continuingability to grow in a sustainable way depends on our ability to balance the competing demands of shareholders, staff, customers and the community.

It's my pleasure to present before you all, our financial results for the year ended 31st March 2024.

## A Glance at our Bank's Growth :

Our Gayatri Bank was established on 11th September 2000 with the perception of serving the needy customers across the rural and semi-urban areas of the then combined Andhra Pradesh, by 1008 members joining together with a capital of Rs.25.11 lakhs. Their perseverance had a great foundation to build a strong organization which provides service only with trust and confidence. This has been reflected in mounting up the capital base to Rs.6612 Lakhs with 103,603 members of you.

Our Bank's customers have crossed to 704,868 as at 31st March 2024.

The Net Worth of our Bank as at 31-03-2024 stood at Rs.123.32Cr. with an increase of 11.80% against the previous year's net worth of Rs.110.30 Cr.

Our Bank has earned Rs.22.44 Cr profit for FY 2023-24 though the newly opened Branches have yet to gain positive result at the end of FY.

Our Bank's Deposits stood at Rs. 1475.95 Crores as at 31st March 2024 with a growth of 11.67% when compared to previous year and our Bank's Advances also increased by 10.53% with the figures at Rs. 1050.81 Crores.

# ముఖ్యకార్యనిర్వహణాధికారి వారి నివేదిక

**ప్రియమైన వాటాదారులకు / సభ్యులకు నమస్కారములు**

మీరంతా నిత్యం పనులతో తీరిక లేకుండా వున్నప్పటికి, బ్యాంకు ప్రారంభం నుండి 24సంవత్సరాలుగా మన బ్యాంకు ఎదుగుదలకు సహకరించినందుకు మీ అందరికి హృదయ పూర్వక ధన్యవాదములు.

గత రెండు దశాబ్ధాలకు పైగా ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., (అందరి చేత గాయత్రి బ్యాంకుగా పిలవబడే) యొక్క వ్యూహాన్ని (లక్ష్యాన్ని) అమలుపరుచటలో మన ఖాతాదారులు, నియంత్రణ సంస్థలు మరియు మన వాటాదారులు అందరు కూడా కలిసికట్టుగా పనిచేశాము.

2023-24 ఆర్థిక సంవత్సరం మరో తీవ్రమైన స్థూల ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొన్నది. అయినప్పటికి ఖాతాదారులు, ప్రజలు మరియు వ్యాపారులు అభివృద్ధి చెందుటలో సహాయ పడటానికి అనునిత్యం మన బ్యాంకు సహకరించే విధంగా మార్గనిర్ధేశం చేసుకున్నాము.

మన బ్యాంకు అందించే ప్రతి సేవకు మన ఖాతాదారులే మూలం మరియు మన బ్యాంకు సేవలు అనునిత్యం వారి అవసరాలకు అనుగుణంగా ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నాము.

మన వాటాదారులు, ఉద్యోగులు, ఖాతాదారులు, బ్యాంకు యొక్క లక్ష్యాలను సమతుల్యంతో నెరవేర్చినప్పుడు మాత్రమే మన బ్యాంకు స్థిరమైన ప్రగతిని సాధించగలము.

మీ అందరి ముందు 31వ మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదిక (ఫలితాల)ను అందించుటకు సంతోషంగా ఉన్నది.

## బ్యాంకు ఆర్థిక వృద్ధి క్లుప్తంగా :-

మన గాయత్రి బ్యాంక్ సెప్టెంబర్ 11, 2000 స్థాపించుకొని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ మరియు సెమి అర్బన్ ప్రాంతాలలో నిరుపేద ఖాతాదారులకు సేవలందించాలనే లక్ష్యంతో 1008 మంది సభ్యులతో కలిసి రూ॥ 25.11 లక్షల మూలధనంతో స్థాపించడం జరిగింది. నమ్మకం మరియు విశ్వాసంతో కూడిన సంస్థను, వ్యవస్థగా ఏర్పరిచే విధంగా పునాదిని నిర్మించుకున్నాము. దీని వల్ల మనం రూ॥ 66.92 కోట్ల మూలధనం మరియు 103603 మంది సభ్యులను కలిగి ఉన్నాము.

మార్చి 31, 2024 నాటికి మన బ్యాంకు యందు 7.04 లక్షల ఖాతాదారులను కలిగి వున్నాము.

గత ఆర్థిక సంవత్సరం బ్యాంకు యొక్క నెట్‌వర్త్ రూ॥ 110.30 కోట్లు ఉండగా ఈ ఆర్థిక సం॥రం 5.43% పెరుగుదల తో మార్చి 31, 2024 నాటికి 116.29 కోట్ల నెట్‌వర్త్‌కు చేరుకున్నది.

నూతనంగా ఏర్పాటు చేసి శాఖల నుండి ఇంకా రావలసి లేనప్పటికి, ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి రూ॥ 22.44 కోట్ల లాభాన్ని ఆర్జించుకున్నాము.

మార్చి 31, 2024 నాటికి 11.67% వృద్ధితో రూ॥ 1475.95 కోట్ల డిపాజిట్లను, 10.53% వృద్ధితో రూ॥ 1050.81 కోట్ల ఋణ విలువ కలిగి వున్నాము.

The Credit profile of our Bank is on the top position amongst our peers in Telangana State for this FY 2023-24 as noted.

Under the CASA portfolio, it stands at 36.03% of total deposits. Our Bank is aiming to reach this level at 40% at least in the ensuing FY.

Our Bank's CD Ratio was 71.20% while CRAR was 14.31% as against stipulated 9% as at the end of FY 2023-24.

Our Bank's Investments stood as at 31-03-2024 with an amount of Rs.433.53 Cr and an increase in the yield with 6.97% and with an increase of 0.15% when compared to previous year.

Our Bank's net NPA continued to be Zero only for this fiscal year also and the Provision Coverage Ratio was at 181.91% with an amount of Rs.2730.58 Lakhs provided for the outstanding liability of Rs.1501.10 Lakhs as at 31-03-2024.

To sum up of some crucial areas of our Bank's performance as at 31st March 2024, brief arrows are detailed here below:

- Risk weighted assets increased by 11.41%
- Cost of Deposit increased by 0.04%
- Yield on Investments increased by 0.15%
- Return on average Earning Assets increased by 0.06%
- Return on Assets increased by 0.07%
- Cost of Funds increased by 0.12%
- Cost Income Ratio decreased by 1.97%
- Recovery of NPA @ 43.61% of total over dues.
- Net Interest Margin is shortened by 0.02%
- Yield on Loans decreased by 0.13%

## Digital Delight :

Our Bank has seen462.39 lakh UPI transactions amounting to Rs.10545.29 Cr. During FY 2023-24.

During the same period, under Aadhar enabled Payment System (AePS), our Bank has exposure of 608,724 transactions worth Rs.178,994.96 Lakhs.

Our Bank servesour beloved clientele with 59 ATMs and 1 Recycler besides at 344 Business Correspondent points across Telangana and Andhra Pradesh.

## Security Surveillance :

It is my pleasure to inform you all that our Bank has established a Security Operations Centre (SOC)/Network Operations Centre (NOC) for surveillance over all our endpoints, servers, Firewalls and networks with 24x7x365 days monitoring, reviewing, mitigating of risks in the area of cyber activities of the Bank.

2023-24 ఆర్థిక సం॥రంనకు సంబంధించి మన బ్యాంకు క్రెడిట్ ప్రొఫైల్ తెలంగాణ రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉన్నది.

ప్రస్తుతం ఈ ఆర్థిక సం॥రం నాటికి కాసా పోర్టుపోలియో కింద మొత్తం నగదు నిల్వలో 36.03% గా ఉన్నది. రాబోయే ఆర్థిక సం॥రం మన బ్యాంకు 40% చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

మన బ్యాంక్ సిడి రేషియో నిష్పత్తి 71.20% కాగా, ఆర్థిక సంవత్సరం 2023-24 నాటికి CRAR ఆర్థిక నిష్పత్తి 9% నిర్ధేశించిన దానికంటే 14.31% గా ఉన్నది.

మన బ్యాంకు యొక్క పెట్టుబడులు మార్చి 31, 2024 నాటికి రూ॥ 433.53 కోట్లు గా ఉన్నాయి. ఇది గత ఆర్థిక సం॥రం నాటికి వచ్చిన రాబడికి 6.97% తో 0.15% వృద్ధితో వడ్డీరేటు పెరుగుదల నమోదు చేసుకున్నాము.

2023-24 ఆర్థిక సం॥నకు మన బ్యాంకు నికర నిరర్ధక ఆస్తులు సున్నాగా కొనసాగింది. మరియు ప్రొవిజన్ కవరేజ్ రేషియో 181.91%గా ఉన్నది. మరియు 31 మార్చి, 2024 నాటికి రూ॥ 15.01 కోట్ల NPA కోసం రూ॥ 27.30 కోట్లను ప్రొవిజన్‌కి కేటాయించడం జరిగింది.

31 మార్చి 2024 నాటికి మన బ్యాంక్ పనితీరును తెలియపరిచే విధంగా ఈ క్రింది అంశాలలో సూక్ష్మంగా వివరించుటమైనది.

- రిస్క్ వేయిటెడ్ ఆస్తులు పెరుగుదల 11.41%
- కాస్ట్ఆన్ డిపాజిట్ పెరుగుదల 0.04%
- పెట్టుబడుల పైన రాబడులు పెరుగుదల 0.15%
- సగటు సంపాదన ఆస్తుల పైన రాబడి 0.06%
- ఆస్తుల పైన రాబడిలో పెరుగుదల 0.07%
- నిధుల వ్యయంలో పెరుగుదల 0.12%
- ఆదాయ వ్యయ నిష్పత్తి 1.97% తగ్గుదల
- మొత్తం బకాయిల్లో 43.61% ఎన్‌పిఏ రికవరీ
- నికర వడ్డీ మార్జిన్ 0.02% తగ్గుదల
- ఋణాలపైన దిగుబడి 0.13% తగ్గుదల.

## డిజిటల్ డిలైట్ :

2023-24 ఆర్థిక సం॥నకు మన బ్యాంక్ 4.62 కోట్ల యుపిఐ లావాదేవీల ద్వారా రూ॥ 10545.29 కోట్ల నగదు బదిలీ చేయడం జరిగింది.

ఇదే ఆర్థిక సం॥రానికి 6.08 లక్షల (AePS) లావాదేవీల ద్వారా రూ॥ 178,994.96 లక్షల నగదు బదిలీ జరిగింది.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో కలిపి మన బ్యాంకుకు 344 మంది బ్యాంకింగ్ కరస్పాండెట్లతో పాటు, 59 ఆన్‌సైట్ ఎటిఎమ్‌లు మరియు ఒక నగదు జమ యంత్రంతో మన ఖాతాదారులకు నిరంతర మెరుగైన సేవలను అందించడం జరుగుతుంది.

## భద్రతా నిఘా :

24×7, 365 రోజుల నిరంతర పర్యవేక్షణ మరియు సమీక్షల ద్వారా బ్యాంకు సైబర్ దాడుల నష్టాలను నివారించుట కోసం మన యొక్క సర్వర్లు, ఫైర్‌వాల్స్, ఎండ్ పాయింట్‌లపై నిరంతర నిఘా కోసం మన బ్యాంకు సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్ (SOC) నెట్‌వర్క్ ఆపరేషన్ సెంటర్ (NOC) లను ఏర్పాటు చేయడం జరిగింది.

Further, the implementation of the Cyber Security controls in the Bank at each and every point of area, is done as a regular practice of maintenance activity. It is not only a scrupulous adherence to the guidelines prescribed by regulators but also to enrich the trust and confidence of our customers.

### Focused Dimension :

Our continuing ability to grow in a sustainable way depends on our ability to balance the competing demands of shareholders, staff, customers and the community. And we have to balance risk and return.

Hence, we ensure that we have the right strategies and robust risk management systems in place to monitor and minimize risk.

In order to meet the new competition, we need to lower our costs significantly, transform the culture of the Bank, reduce our exposure to higher risk assets and markets, and build a world class management team.

In this context, we are strengthening our organization with a strong central management team, unifying values and a portfolio of specialist businesses.

The specialized portfolio approach allows us to focus on the strategy and performance of each individual business.

The oversight function of the Board of Directors at the helm of the Bank, supported by the Executive Committee with Chief Executive Officer as Lead of the Committee, includes specific responsibilities for planning of management succession; understanding, reviewing and monitoring the implementation of strategic plans; and understanding and reviewing annual operating plans and budgets.

Besides, the Risk Management Committee's function is to review the risk in the business and to oversee the formulation and implementation of the Group's risk management policies and procedures, including credit risk, market risk and operational risk.

Our Bank, with this focused methodology, strives to reach safer and higher levels of risk-free banking across all the functionalities.

Thank You All,

***Vanamala Srinivas***

Chief Executive Officer

ఇంకా మన ప్రతి బ్రాంచిలో కూడా సైబర్ నియంత్రణలను అమలు చేయడం, నిరంతర ప్రక్రియగా జరుగుతుంది. ఇది రెగ్యులేటర్లు సూచించిన మార్గదర్శకాలకు నిశితంగా కట్టుబడి ఉండటమే కాకుండా మన ఖాతాదారుల విశ్వాసం మరియు నమ్మకం పెంపొందించడం జరుగుతుంది.

### ఫోకస్డ్ దృష్టి కోణం :

మన వాటాదారులు, ఉద్యోగులు, ఖాతాదారులు మరియు బ్యాంకు యొక్క లక్ష్యాలను సమతుల్యంగా నెరవేర్చినప్పుడు మాత్రమే మన బ్యాంకు యందు స్థిరమైన ప్రగతిని సాధించగలము.

మనం రిస్క్‌ను మరియు రిటర్న్ (రాబడి) లను సమతుల్యం చేయాలి అందుకోసం రిస్క్‌ను తగ్గించడానికి మరియు పర్యవేక్షించటానికి మన వద్ద సరియైన వ్యూహాలు మరియు బలమైన రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లను కలిగిఉన్నాము.

కొత్త పోటీని ఎదుర్కొనేందుకు మన ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవాలి. బ్యాంకు సంస్కృతిని మార్చాలి. అధిక రిస్క్ ఆస్తులను తగ్గించాలి మరియు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన నిర్వహణ బృందాన్ని తయారు చేసుకోవాలి.

ప్రత్యేకమైన పోర్టుపోలియో విధానం చేత, ప్రతి వ్యక్తి యొక్క వ్యాపార వ్యూహం మరియు పనితీరుపై దృష్టిపెట్టడానికి దోహదం చేస్తుంది.

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, ముఖ్యకార్యనిర్వహణాధికారి మద్దతుతో వ్యూహాత్మక ప్రణాళికల అమలును అర్థం చేసుకోవడం, సమీక్షించడం మరియు పర్యవేక్షించడం, వార్షిక నిర్వహణ ప్రణాళికల బడ్జెట్‌లను ఆకలింపు చేసుకోవడం, సమీక్షించడం మొదలగునవి విధిగా నిర్వహించడం జరుగుతుంది.

తగిన అనుభవం మరియు విలువలు కలిగిన ఇందుకు అనుగుణంగా మంచి కేంద్రీకృత మేనేజ్‌మెంట్ బృందాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా బ్యాంకును బలోపేతం చేసుకుంటున్నాము.

అంతే కాకుండా రిస్క్ మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా వ్యాపారంలో రిస్క్‌ని సమీక్షించడం మరియు క్రెడిట్ రిస్క్, మార్కెట్ రిస్క్ మరియు ఆపరేషనల్ రిస్క్‌తో సహ గ్రూప్ రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాల అమలును పర్యవేక్షిస్తుంది.

ఇటువంటి ఫోకస్డ్ మెథడాలజీతో నిర్వహణ మొత్తం సురక్షితమైన మరియు రిస్క్ ఫ్రీ బ్యాంకింగ్ స్థాయిని చేరుకోవడానికి మన బ్యాంక్ నిరంతరం ప్రయత్నిస్తుందని తెలియజేసుకుంటున్నాము.

కృతజ్ఞతలతో...

**వనమాల శ్రీనివాస్**

ముఖ్య కార్యనిర్వహణాధికారి

## Agenda Item No. 4 : Review and Approval of Audited Receipts & Payments, Assets & Liabilities, Profit & Loss Statements (Board of Directors Report) for the period from 01-04-2023 to 31-03-2024.

## 24వ వార్షిక నివేదిక (బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నివేదిక), తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఆడిటెడ్ జమ-ఖర్చుల, ఆస్తి-అప్పుల మరియు లాభ-నష్టముల పట్టికలను ఆమోదించుట గూర్చి.

The Board of Directors is pleased to present the 24th Annual Report of the Gayatri Co-operative Bank Ltd., on the business and operations along with the Audited Statements of Accounts for the year ended March 31, 2024.

### Financial Parameters

Amidst the global challenges, the Indianeconomy has stayed resilient and hasemerged as the fastest growing major economy of the world in FY2024 forthe third successive year. With marked improvement in economic activities, Bank's credit growth has remained robust in FY2024, clocking growth of 20.20% compared to 15.00% growth recorded in FY2023. Aggregate deposits grew by 13.5% in FY2024, compared to 9.6% growth in FY2023. Excluding asymmetry due to HDFC merger, Scheduled Commercial Bank's credit grew by 16.3%, while deposits grew by 12.9% in FY2024.

Though RBI kept the policy repo rate unchanged in FY2024, the tight system liquidity, as also gradual transmission of rates, has pushed up both the deposit and lending rates of the banks. Growth in unsecured personal loans showed deceleration post the increase in risk weights on select segments by RBI in November 2023.

Inflation has been ona moderating path during FY2024. The current momentum is expected to continuein FY2025 also.

Besides this Market scenario, your Bank'sbusiness has adapted quite well to the evolving situation. The healthy profit run for your Bank continues in FY2024. Your Bank recorded an improvement in a majority of its key financial parameters, largely due to strong focus on cost discipline, its prudent credit evaluation of targeted customers and diversified loan products across customer segments, products, and sectors.With the continued demand for credit, banking businesses are expected to grow in more in FY 2025.

During FY 2023-24, deposit front and loans portfolio enriched substantially so as to envisage the total business value to Rs. 2526.76 Crores. Net Profit at Rs. 22.44 Crores went up by 17.57%. Net Interest Income at Rs. 51.63 Crores rose at 13.85 percent. Net Interest Margin stood at 3.71%. Gross Non-Performing Assets (NPAs) at 1.43% and Provision Coverage Ratio is at 181.91%.

### Summary of Financial Performance :

The financial performance of your Bank during the year ended March 31, 2024, remained healthy with Total Revenue (Interest Income plus other Income) rising 13.73% to Rs. 147.88 Crore from 130.01 Crore in the previous year. Revenue growth was driven by an increase in both Interest Income and Other Income.

గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క మార్చి 31, 2024 తో ముగిసిన సంవత్సరానికి సంబంధించిన ఖాతాల ఆడిట్ చేయబడిన స్టేట్‌మెంట్‌లతో పాటుగా వ్యాపారం మరియు కార్యకలాపాల పై బ్యాంకు యొక్క 24వ వార్షిక నివేదికలను అందించడం పట్ల డైరెక్టర్ల బోర్డు సంతోషం వ్యక్తం చేస్తుంది.

### ఆర్థిక పరిమితులు :

ప్రపంచ సవాళ్ళ మధ్య, భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉంది. మరియు వరుసగా మూడో సంవత్సరం, ఆర్థిక సం॥ 2024లో ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.

ఆర్థిక కార్యకలాపాల్లో గణనీయమైన అభివృద్ధితో మొత్తం బ్యాంకుల యొక్క క్రెడిట్ వృద్ధి ఆర్థిక సం॥ 2024 లో పటిష్టంగా ఉంది. ఆర్థిక సం॥ 2023లో నమోదైన 15% వృద్ధితో పోలిస్తే 2024 ఆర్థిక సం॥లో 20.20% వృద్ధిని సాధించడం జరిగింది. అలాగే ఆర్థిక సం॥ 2023 లో డిపాజిట్ల వృద్ధి 9.6% గా ఉండగా, ఈ ఆర్థిక సం॥ 2024 లో మొత్తం డిపాజిట్లు 13.5% పెరిగాయి. HDFC విలీనం కారణంగా అసమానత మినహా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల క్రెడిట్ 16.3% పెరిగింది. అయితే డిపాజిట్లు 12.9% పెరిగాయి. ఆర్థిక సం॥ 2024 లో భారతీయ రిజర్వ్ బ్యాంకు వారు పాలసీ రేట్లను యథాతథంగా ఉంచినప్పటికి, స్ట్రాంగ్ సిస్టమ్ లిక్విడిటీ క్రమక్రమంగా రేట్లు ట్రాన్స్‌మిషన్ చేయడం వల్ల బ్యాంకులు డిపాజిట్లు మరియు ఋణ రేట్లు రెండింటినీ పెంచడం జరిగింది. నవంబర్ 2023 లో ఆర్‌బిఐ ఎంపిక చేసిన సెగ్మెంట్‌లలో రిస్క్ వెయిటేజ్‌లు పెరగడం వల్ల సెక్యూరిటీ లేని పర్సనల్ ఋణాల క్షీణతను నమోదు చేయడం జరిగింది.

ఆర్థిక సం॥ 2024 లో ద్రవ్యోల్బణం ఒక మోడరేట్ మార్గంలో ఉంది. ప్రస్తుత జోరు రాబోవు ఆర్థిక సం॥ 2025 లో కూడా కొనసాగలదని అంచనా.

ఈ మార్కెట్ దృష్టాంతంతో పాటు, మన బ్యాంకు వ్యాపార వృద్ధి కూడా, మార్కెట్‌కు అనుగుణంగా ఉంది. ఆర్థిక సం॥ 2024 లో మన బ్యాంకుకి ఆరోగ్యకరమైన లాభాలలో కొనసాగుతుంది. మీ బ్యాంకు ప్రధాన ఆర్థిక పారామీటర్‌లలో మెజారిటీ పెరుగుదలను నమోదు చేసింది. క్రమశిక్షణతో ఖర్చును అదుపులో ఉంచడం, ఎంపిక చేసుకున్న వినియోగదారులు, వివేకంతో కూడిన ఋణ మూల్యాంకనం మరియు కస్టమర్ విభాగాలు, ఉత్పత్తులు మరియు విభిన్న రంగాలలో ఋణ ఉత్పత్తుల కారణంగా, నిరంతర ఋణ డిమాండ్ మొదలగు వాటితో ఆర్థిక సం॥ 2025 లో బ్యాంకింగ్ వ్యాపారాలు మరింత వృద్ధి చెందుతాయని అంచనా వేస్తున్నాము.

ఆర్థిక సం॥ 2023-24 లో డిపాజిట్ ఫ్రంట్ మరియు ఋణాల పోర్టుపోలియో మొత్తం వ్యాపార విలువను రూ॥ 2526.76 కోట్లుండగా, 17.57% లాభాల వృద్ధితో రూ॥ 22.44 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసుకోవడం జరిగింది. నికర వడ్డీ ఆదాయం 13.85% వృద్ధితో రూ॥ 51.63% కోట్లుండగా నికర వడ్డీ మార్జిన్ 3.71% గా ఉంది. స్థూల నిరర్ధక ఆస్తులు 1.43% మరియు ప్రొవిజన్ కవరేజ్ నిష్పత్తి 181.91% ఉంది.

### ఆర్థిక పనితీరు యొక్క సారాంశం :

మార్చి 31, 2024 తో ముగిసిన సం॥లో మీ బ్యాంకు యొక్క ఆర్థిక పనితీరు ఆరోగ్యకరంగా ఉంది. మొత్తం ఆదాయం (వడ్డీ ఆదాయంతో పాటు ఇతర ఆదాయం కలిపి) 13.73% పెరిగి రూ॥ 147.88 కోట్లకు చేరుకోగా గత ఆర్థిక సం॥లో రూ॥ 130.01 కోట్లుగా ఉంది. వడ్డీ ఆదాయం మరియు ఇతర ఆదాయం రెండింటిలో పెరుగుదల కారణంగా ఆదాయంలో వృద్ధిని నమోదు చేసుకోవడం జరిగింది.

The yielding on loans is slightly increased and the profit on trading of investments is also low. Even though the operating profit of the bank had increased to Rs. 29.11Crores against previous year's operating profit of Rs. 23.70 Crores.

We had reported a net profit (before Tax) Rs. 22.44 Crores and Rs.15.41Crores net distributable profit after taxes for the year 2023-24.

(Amount in Rs. lakh)

| S. No | Particulars of Income and Expenditure | 2023-24 | 2022-23 | Variance (%) |
|---|---|---|---|---|
| **1** | **Income from** | | | |
| i. | Advances | 10316.41 | 9075.87 | 13.67% |
| ii. | Investments | 2879.37 | 2528.01 | 13.90% |
| iii. | Other operating income | 1592.09 | 1474.58 | 7.97% |
| | **Total Income** | **14787.87** | **13078.45** | **13.07%** |
| **2** | **Expenses towards** | | | |
| i. | Deposits/Borrowings | 8032.98 | 6997.35 | 14.80% |
| ii. | Non-Interest expenditure/ | | | |
| | Other operating expenses | 3842.97 | 3710.83 | 3.56% |
| | **Total Expenses** | **11875.95** | **10708.18** | **10.91%** |
| 3 | Operating profit | 2911.92 | 2370.27 | 22.85% |
| 4 | Provisions Made | 667.48 | 461.3 | 44.70% |
| 5 | Total Expenditure | 12543.43 | 11169.48 | 12.30% |
| **6** | **Net Profit** | **2244.44** | **1908.97** | **17.57%** |

## Net Interest Income :

Net Interest Income grew by 13.85% to 51.63 Crore coupled with a Net Interest Margin (NIM) of 3.71% in Fiinancial Year 2023-24 from 45.34 Crore in the Financial Year 2022-23.Total interest income increased from 115.32 Crores in F.Y. 2023 to 131.96 Crores F.Y. 2024 registering a growth of 14.43%. Total Interest expenses increased by 14.80% from Rs. 69.97 Crores in FY 2023 to 80.33 Crores in FY 2024.

(Amount in Rs. lakh)

| Particulars | FY 2021-22 | FY 2022-23 | FY 2023-24 |
|---|---|---|---|
| Net Interest Margin (Rs in Lakhs) | 4262.76 | 4534.76 | 5162.80 |
| Growth in Amount | 200.10 | 272.00 | 628.04 |
| Growth in % | 4.93% | 6.38% | 13.85% |




The Bank is charging Head Office interest on Borrowings from Head Office @9.75% to 10.25% PA and Interest on Lending to Head Office is @6.75% to 7.25% PA at monthly intervals.

ఋణాలపై రాబడి పెరిగింది మరియు పెట్టుబడులపై ట్రేడింగ్‌లో లాభం కూడా కొంత నమోదు చేసుకోగా మొత్తం బ్యాంకు నిర్వహణ లాభం రూ॥ 29.11 కోట్లతో గత సం॥ర నిర్వహణ లాభం రూ॥ 23.70 కోట్ల కంటే వృద్ధిని పొందడం జరిగింది.

బ్యాంకు 2023-24 ఆర్థిక సం॥రానికి నికర లాభం (పన్నుల కంటే ముందు) రూ॥ 22.44 కోట్లు మరియు 15.41 కోట్ల నికర పంపిణీ లాభాన్ని నమోదు చేసుకోవడం జరిగింది.

(రూపాయలు లక్షలలో)

| S. No | Particulars of Income and Expenditure | 2023-24 | 2022-23 | Variance (%) |
|---|---|---|---|---|
| **1** | **Income from** | | | |
| i. | Advances | 10316.41 | 9075.87 | 13.67% |
| ii. | Investments | 2879.37 | 2528.01 | 13.90% |
| iii. | Other operating income | 1592.09 | 1474.58 | 7.97% |
| | **Total Income** | **14787.87** | **13078.45** | **13.07%** |
| **2** | **Expenses towards** | | | |
| i. | Deposits/Borrowings | 8032.98 | 6997.35 | 14.80% |
| ii. | Non-Interest expenditure/ | | | |
| | Other operating expenses | 3842.97 | 3710.83 | 3.56% |
| | **Total Expenses** | **11875.95** | **10708.18** | **10.91%** |
| 3 | Operating profit | 2911.92 | 2370.27 | 22.85% |
| 4 | Provisions Made | 667.48 | 461.3 | 44.70% |
| 5 | Total Expenditure | 12543.43 | 11169.48 | 12.30% |
| **6** | **Net Profit** | **2244.44** | **1908.97** | **17.57%** |

## నికర వడ్డీ ఆదాయం :

2022-23 ఆర్థిక సం॥లో రూ॥ 45.34 కోట్ల నుండి 2023-24 ఆర్థిక సం॥రంలో 3.71% నికర వడ్డీ మార్జిన్ (NIM)తో కలిపి నికర వడ్డీ ఆదాయం 13.85% పెరిగి రూ॥ 51.63 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సం॥లో మొత్తం వడ్డీ ఆదాయం రూ॥ 115.32 కోట్ల నుండి 2023-24 ఆర్థిక సం॥రానికి రూ॥ 131.96 కోట్లతో 14.43% వృద్ధిని నమోదు చేసుకున్నాము. మొత్తం వడ్డీ ఖర్చులు 2023 ఆర్థిక సం॥రానికి 69.97 కోట్ల నుండి 2024 ఆర్థిక సం॥లో రూ॥ 80.33 కోట్లకు పెరిగి 14.80% వృద్ధిని సాధించాము.

(రూపాయలు లక్షలలో)

| Particulars | FY 2021-22 | FY 2022-23 | FY 2023-24 |
|---|---|---|---|
| Net Interest Margin (Rs in Lakhs) | 4262.76 | 4534.76 | 5162.80 |
| Growth in Amount | 200.10 | 272.00 | 628.04 |
| Growth in % | 4.93% | 6.38% | 13.85% |




బ్యాంకు యందు హెడ్ ఆఫీస్ నుండి బ్రాంచీలు తీసుకున్న ఋణాలపై 9.75% నుండి 10.25% వరకు వడ్డీని మరియు బ్రాంచీలు హెడ్ ఆఫీస్‌కు ఇచ్చిన ఋణాలపై 6.75% నుండి 7.25% వరకు చెల్లించడం జరుగుతుంది.

### Other Income :

Other income increased by 8.24% to 15.92 Crores in FY2024 from Rs. 14.71 Crores in the FY2023.

### Operating Expenses :

Operating expenses of the Bank increased by 5.71% to 38.43Crore in FY 2024 from 36.35 Crore in FY 2023.

**-: Key Earnings Ratios :-**

| Particulars | 2023-24 | 2022-23 | Variance |
|---|---|---|---|
| Cost of Deposits | 5.89% | 5.85% | 0.04% |
| Yield on Loans | 10.53% | 10.66% | -0.13% |
| Yield on Investments | 6.97% | 6.82% | 0.15% |
| Return on Avg Earning Assets | 1.61% | 1.55% | 0.06% |
| Cost of Funds | 5.25% | 5.13% | 0.12% |
| Return on Assets | 1.47% | 1.40% | 0.07% |
| Net Interest Margin (NIM) | 3.71% | 3.73% | -0.02% |
| Cost Income Ratio | 25.99% | 27.96% | -1.97% |
| Staff Cost to Total Income Ratio | 8.23% | 9.62% | -1.39% |

### Adequacy of Provisions and Retained earnings

Total provision and contingency is increased by 44.70% from 4.61 Crore in FY2023 to 6.67 Crore in FY2024. Major provisions made in FY2024 is Provision of 4.50 Crore for non-performing assets (as against3.55 Crore in FY2023). And total NPA provisions reached to Rs. 2730.58 Lakhs and the provision coverage ration is at 181.91% as on FY 2024.

| Particulars | FY 2021-22 | FY 2022-23 | FY 2023-24 |
|---|---|---|---|
| Provision Coverage Ratio | 103.30% | 125.22% | 181.91% |
| Growth in PCR | 23.01 | 21.92 | 56.69 |

**PROVISION COVERAGE RATIO**




Rs. 217.48 Lakhs Provision was made towards Standard Assets for this year and total Standard Assets Provision reached to Rs. 850.13 Lakhsas on FY 2024 and this is more than required as per Provisioning norms of Reserve Bank of India.

As per Reserve Bank of India permission for merger of Bhimavaram CUB, the Bank can amortize the loss arose out of the merger with in five years. The merger was effectedon 05-09-2019. The Bank has amortized Rs. 23.09 Lakhs during this year and by which the entire loss (Rs 747.99 Lakhs) on merger was amortized within 4 years.

The bank had appropriated profit to the various Reserves and Funds as per provisions of its Bye-laws.

### ఇతర ఆదాయం :

ఇతర ఆదాయం గత ఆర్థిక సం॥ రూ॥ 14.71 కోట్లుండగా ఈ ఆర్థిక సం॥రం 8.24% వృద్ధితో రూ॥ 15.92 కోట్లు నమోదు చేసుకున్నాము.

### నిర్వహణ వ్యయం :

బ్యాంకు యొక్క నిర్వహణ వ్యయం 2022-23 ఆర్థిక సం॥లో రూ॥ 36.35 కోట్ల నుండి 2023-24 ఆర్థిక సం॥లో 5.71% పెరిగి రూ॥ 38.43 కోట్లకు పెరగడం జరిగింది.

**-: Key Earnings Ratios :-**

| Particulars | 2023-24 | 2022-23 | Variance |
|---|---|---|---|
| Cost of Deposits | 5.89% | 5.85% | 0.04% |
| Yield on Loans | 10.53% | 10.66% | -0.13% |
